# వరంగల్ వాయిస్
*Evening Daily*

సంపుటి : 04 | సంచిక : 283
పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం
ఆగస్టు 18, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





2లో..

## నిబంధనలు పాటిద్దాం..

- ఘనంగా గణపతి నవరాత్రులు జరుపుకుందాం
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




## దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ

**పార్లమెంట్ ఎదుట నిరసన**
**డాక్టర్ కడియం కావ్య ఆధ్వర్యంలో ప్ల కార్డుల ప్రదర్శన**

ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ ఢిల్లీల ప్రతిపక్ష పార్టీల ఎంపీలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నిరసన వ్యక్తం చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ సోమవారం పార్లమెంట్ భవనం ఎదుట నిరసన చేపట్టారు. ఓట్ల దొంగతనం ఆపేయాలంటూ ఫ్ల కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. తమది రాజకీయ పోరు కాదని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు చేస్తున్న యుద్ధమని అన్నారు. దేశంలో ఓట్లను కొల్లగొట్టి బీజేపీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై తాము పోరాడుతున్నామని చెప్పారు. తమకు స్వచ్ఛమైన, నిజమైన ఓటర్ల జాబితా కావాలని డిమాండ్ చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న దానిపై తాము పోరాడుతున్నామన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేశారని పేర్కొన్నారు. ఓట్ల దొంగతనం ఆగే వరకు మా నిరసన కొనసాగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. **– వరంగల్ వాయిస్, న్యూ ఢిల్లీ**



వివరాలు 2లో..

# ఆర్వోబీ పై.. డేంజర్ బెల్స్

**అడుగుకో గుంత, ఆదమరిస్తే అంతే ..**

- ప్రమాదాలకు నిలయంగా ఆర్వోబీ
- రాత్రి వేళల్లో చిమ్మ చీకట్లు
- అండర్ రైల్వే గేట్ ప్రాంతంపై పాలకుల చిన్నచూపు
- ఆందోళన చేసినా పట్టించుకోని అధికారులు

అండర్ రైల్వే గేట్ ప్రాంతాన్ని నగరంతో లింక్ చేస్తూ 'వై' ఆకారంలో నిర్మించిన ఆర్వోబీపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. అడుగుకో గుంత ఏర్పడడంతో ఆర్వోబీపై ప్రయాణం నరకంగా మారింది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు వాటిని తప్పించుకొని ముందుకు సాగడం ఒక ఛాలెంజ్ గా మారుతోంది. స్లాబుకు వేసిన ఇనుప చువ్వలు బయటికి తేలాయి. అవి ఎక్కడ బండికి గుచ్చుకుంటాయో అన్న భయం వాహనదారులను పట్టి పీడిస్తుంది. అయితే ఎవరైనా ఆదమరిచి ప్రయాణిస్తే అటే.. అన్న ప్రచారం సాగుతోంది. రాత్రి వేళల్లో ఆర్వోబీపై ప్రయాణం నరకానికి డైరెక్ట్ దారి అని చెప్పుకొంటున్నారు. కనీసం వీధి దీపాలు కూడా వెలుగక పోవడంతో వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. మొదటినుంచి ఆర్వోబీ సమస్యలకు నిలయంగానే మారింది. ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన ఈ ఆర్వోబీని ప్రారంభించకముందే గుంతలమయంగా మారింది. నిర్మించి పది సంవత్సరాలు కూడా కాకముందే ఇప్పటికే నాలుగైదు సార్లు మరమ్మత్తులు చేశారు. అయినా ప్రతి ఏడు వర్షం పడిందంటే చాలు ఆర్వోబీ గుంటలమయంగా మారి ఇనుప చువ్వలు తేలి వాహన దారులకు దడ పుట్టిస్తోంది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా మరమ్మత్తులు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంపై వాహనదారులు మండిపడుతున్నారు.
– వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో..

## రామప్ప, లక్నవరం అభివృద్ధి

- పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతాం
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

## వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్**



2లో..




8లో..

## సత్తా చాటిన ఓరుగల్లు ఫొటోగ్రాఫర్లు

- రాష్ట్ర స్థాయిలో ఆరుగురికి అవార్డులు
- అభినందించిన జర్నలిస్టులు


వరంగల్ వాయిస్ Evening Daily
GREATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, ఆగస్టు 18, 2025



# ఆర్వోబీపై.. డేంజర్ బెల్స్

- అడుగుకో గుంత
- ఆదమరిస్తే అంతే సంగతులు
- ప్రమాదాలకు నిలయంగా ఆర్వోబీ
- రాత్రి వేళల్లో చిమ్మ చీకట్లు
- అండర్ రైల్వే గేట్ ప్రాంతంపై పాలకుల చిన్నచూపు
- ఆందోళన చేసినా పట్టించుకోని అధికారులు



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ నగరంలోని ఆర్వోబీ ప్రమాదాలకు నిలయంగా మారింది. అడుగుకో గుంత ఏర్పడడంతో వాహనదారులు సర్కస్ ఫీట్లు చేయక తప్పడంలేదు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే జంకాల్సిన పరిస్థితి నెలకొంది. అండర్ రైల్వే గేట్ ప్రాంతాన్ని వరంగల్ నగరంతో అనుసంధానం చేసే ఒకే ఒక 'వై' ఆకారపు ఆర్వోబీ ఇదే కావడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు దీనిపై ప్రయాణిస్తుంటాయి. నగరంలోకి వెళ్లేందుకు ఇదే దగ్గరి దారి కావడంతో ద్విచక్ర వాహనాలతోపాటు ఆటోలు, కార్లు, స్కూల్ బస్‌లు, రాత్రి వేళల్లో లారీలు అధిక సంఖ్యలో ఈ ఆర్వోబీపైనుంచే ప్రయాణిస్తుంటాయి.

## పట్టించుకోని అధికారులు..

ఆర్వోబీపై గుంతలు పడి పది రోజులు కావస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. నిత్యం వేలాది మంది ఈ రహదారిలో ప్రయాణిస్తున్నా పాలకులకు చీమ కుట్టినట్లుగా కూడా లేకపోవడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వీధి దీపాలు కూడా వెలుగక పోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, పాలకుల్లో మాత్రం చలనం రావడం లేదంటున్నారు. ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా అంటూ నిలదీస్తున్నారు. ఇప్పటికే స్లాబ్ కు భిగించిన ఇనుప చువ్వలు తేలి వర్షపు నీటికి తుప్పుపడుతున్నాయంటున్నారు. త్వరిత గతిన మరమ్మత్తులు చేయకపోతే ఆర్వోబీ పూర్తిగా శిథిలావస్తకు చేరే అవకాశం ఉంటుందంటున్నారు.

## నిరసన..

ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆధ్వర్యంలో ఆర్వోబీపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని కోరుతూ ఇటీవల నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గుంతల చుట్టూ ఎరుపు రంగు వేసి ప్రమాద తీవ్రతలను గుర్తు చేశారు. ప్రతి బ్రిడ్జి కాల పరిమితి 30 సంవత్సరాలు ఉంటుందన్నారు. కాని ఆర్వోబీ మాత్రం నిర్మించి పది సంవత్సరాలు కాకముందే శిథిలావస్థకు చేరుకుందని ఆరోపించారు. వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.





# జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్

- వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం
- ఐటీడీఏ పీవోకు ఆదేశం

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** గిరిజన బాలికల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల సంక్షేమ పాఠశాలను కడియం శ్రీహరి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, ఆవరణలో ఉన్న గడ్డి, చెట్ల పొదలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల భవనాలను, వాటర్ ప్లాంట్, కిచెన్ పరిసరాలు, విద్యార్థుల భోజనాలను పరిశీలించారు. అనంతరం క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, క్లాసులు సరిగా జరుగుతున్నాయా అంతూ ఆరా తీశారు. అనంతరం ఐటీడీఏ పీవోకు ఫోన్ చేసి స్టేషన్ ఘనపూర్ గిరిజన బాలికల సంక్షేమ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలనీ అందుకు సంబందించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. జూనియర్ కళాశాల నిర్వహణకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, తహసీల్దార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

### హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన 185 వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డీఆర్డీఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిద్దాం..

- ఘనంగా గణపతి నవరాత్రులు జరుపుకుందాం
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు తెలిపారు. రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు తప్పసరిగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారన్నారు. మండపాలను ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం ఉందన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారన్నారు. ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, ఆగస్టు 18, 2025

# వంద శాతం అక్షరాస్యత సాధించాలి

◆ ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**వరంగల్ వాయిస్, పరకాల:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ఎస్. రమాదేవి అధ్యక్షతన మండల స్థాయి 'ఉల్లాస్' శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో అక్షరాస్యత శాతాన్ని 100 శాతానికి చేర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో అక్షరాస్యత 76 శాతంగా ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో 66 శాతంగా ఉందని ఎంపీడీఓ పేర్కొన్నారు. మిగిలిన 34 శాతం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని సూచించారు. శిక్షణ పొందిన వీఓఏలు, ఆర్‌పీలు గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా పనిచేసి వంద శాతం అక్షరాస్యతను సాధించాలని కోరారు. ఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్స్‌గా భిక్షపతి, బాబు వ్యవహరించారు. వివిధ గ్రామాల నుంmr ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు రమేష్, శ్రీలత, రఘుబాబు, మహేందర్, మరియు మెప్మా ఆర్‌పీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ గౌస్, ఏపీఎం మహేందర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**వరంగల్ వాయిస్, వరంగల్:** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ 23వ డివిజన్‌లోని కొత్తవాడలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి భూమి పూజ జరిగింది. టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, 23వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి చిప్ప వెంకటేశ్వర్లు నేత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులు చెలిమల్ల విజయలక్ష్మి–సదానందం దంపతుల ఖాళీ స్థలంలో ముగ్గు వేసి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొండ రజిత–శ్రీనివాస్, ఎండీ అంజద్, మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశ్, కొలిపాక మదనయ్య, తాటిపాముల నర్సయ్య, ఆనందం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** టీపీసీసీ జనరల్ సెక్రటరీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో మైనారిటీ నాయకులు మాజిద్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశం ప్రధానంగా మర్యాదపూర్వకంగా జరిగింది. త్వరలో జరగబోయే ఎన్నికలు, నియోజకవర్గాలవారీగా పార్టీ బలోపేతం వంటి అంశాలపై వీరు చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ వంటి విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ప్రమాదకరంగా నల్ల వాగు వంతెన



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, మద్దులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాళేశ్వరం–మద్దులపల్లి ప్రధాన రహదారిపై ఉన్న నల్ల వాగు వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెన శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మద్దులపల్లి గ్రామానికి చెందిన పోతుల మహేందర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వంతెనపై రాకపోకలు సాగించడం చాలా కష్టంగా మారిందని తెలిపారు. ఇప్పటికే వంతెన బలహీనపడటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి వంతెనకు మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# కేఎంసీ వర్కర్స్‌కు వేతనాలు చెల్లించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల (కేఎంసీ) మెన్స్, ఉమెన్స్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న వర్కర్స్‌కు గత 8 నెలలుగా వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడు రోజులుగా భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా వారు ఏకశిల పార్క్ వద్ద సమ్మె చేస్తున్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి జిల్లపెల్లి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లం రమేష్, రాణి, రాజకుమారి, ఎండీ అతిక్, రాము, మంద కవిత, రవి, బాబు శశి, బరుపాటి యాకయ్య, సునీత, జ్యోతి, ప్రకాష్, పరమేశ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరుడికి ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం:** కాకతీయుల కళాక్షేత్రం, శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం (కోటగుళ్లు)లో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా నందీశ్వరుడి రెండవ వార్షికోత్సవం నేత్రపర్వంగా జరిగింది. కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. 2023 ఆగస్టు 18న నిజామాబాద్ సీపీ పోతరాజు సాయి చైతన్య దంపతుల ఆధ్వర్యంలో నందీశ్వరుడి ప్రతిష్ఠాపన జరిగిన నేపథ్యంలో, రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నందీశ్వరుడికి, గణపేశ్వరుడికి రుద్రాభిషేకం, త్రివేణి సంగమం జలాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలు, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల తర్వాత అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు, మహిళలకు అమ్మవారి గాజులు అందజేశారు. ఆలయంలో నందీశ్వరుడిని ప్రతిష్ఠించిన పోతరాజు సాయి చైతన్య దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఘనంగా జీఎన్‌ఆర్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భీమారం ఎస్వీఎస్ కాలేజ్ ఎదురుగా కొత్తగా నిర్మించిన జీఎన్‌ఆర్ సూపర్ మార్కెట్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎన్‌ఆర్ సూపర్ మార్కెట్ చైర్మన్ గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ జీఎన్‌ఆర్ సూపర్ మార్కెట్‌లో ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులన్నీ అతి తక్కువ ధరలకు లభిస్తాయని తెలిపారు. ఇతర స్టోర్‌లతో పోలిస్తే నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా, వినియోగదారులకు నమ్మకంగా సేవలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తక్కువ ధరలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# జు–జిట్సు జాతీయ రిఫరీగా మణికంఠ ఎంపిక



**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** జు–జిట్సు క్రీడలో సుప్రసిద్ధ మార్షల్ ఆర్ట్స్ కోచ్ గడదాసు మణికంఠ జు–జిట్సు అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ అధికారిక రిఫరీగా నియమితులయ్యారు. ఈ నెల ఆగస్టు 14 నుంచి 17 వరకు హైదరాబాద్ లో జరిగిన జు–జిట్సు సౌత్ జోన్ రిఫరీ శిక్షణ, పరీక్షల్లో మణికంఠ ప్రాక్టికల్స్, థియరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైనట్లు జు–జిట్సు అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ సందర్భంగా గడదాసు మణికంఠ మాట్లాడుతూ జాతీయ జు–జిట్సు అధికారిక రిఫరీగా ఎంపిక కావడం తనకు చాలా గర్వకారణమైన క్షణమని, ఈ అవకాశం రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ రంగంలో సేవ చేసేందుకు, భారతదేశంలో జు–జిట్సు క్రీడ అభివృద్ధికి తోడ్పడేందుకు లభించిన ఈ అవకాశం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, జు–జిట్సు అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వినయ్ కుమార్ జోషి, తెలంగాణ జు–జిట్సు అసోసియేషన్ అధ్యక్షుడు రజియుద్దీన్ షాహెద్, అమర్జీత్, ఆదిత్య సింగ్, మరియు నిజాముద్దీన్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో వివిధ టోర్నమెంట్లలో రిఫరీగా పనిచేసి, క్రీడ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, పాలకుర్తి:** పాలకుర్తి నియోజకవర్గ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాలకుర్తిలోని ప్రసిద్ధ వాల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలతో జన్మదినం జరుపుకోవడం గొప్ప విషయమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ఆలయ ఆశీస్సులతో ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి, ప్రజాసేవలో ముందుండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఝాన్సీ రాజేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# సర్దార్ సేవలు చరిత్రలో నిలుస్తాయి

◆ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆయన నిర్మించిన కోట 'ఖిలా' తోనే కిలాషాపురం గ్రామం ఏర్పడిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండలం, కిలాషాపురం గ్రామంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలన, స్థానిక జమీందారులు, జాగీర్దారులు, భూస్వాముల దోపిడీని ఎదిరించిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని కొనియాడారు. కిలాషాపురం గ్రామాన్ని రాజధానిగా చేసుకొని ఆయన పాలన సాగించారని తెలిపారు. దేశ చరిత్రలో సర్వాయి పాపన్న పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందని, తెలంగాణ ప్రభుత్వం కూడా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసిందని వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కడియం శ్రీహరి అన్నారు. గౌడ కులస్తుల భవనానికి మరో రూ.15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, స్థానిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి తన నిధుల నుండి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, తహశీల్దార్ ఫణికిషోర్, మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, లింగజీ, గాదె మహేందర్ రెడ్డి, గొరిగె రవి, లోనే శ్రవణ్ కుమార్, ఎండీ బాషు మియా, తటాకూరి రమేష్, కోమారెల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సర్దార్ పాపన్న



**వరంగల్ వాయిస్, పాలకుర్తి:** మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో పాపన్న గౌడ్ ఒక చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, స్వదేశీ పాలన కోసం పోరాడిన యోధుడని ఆమె పేర్కొన్నారు. ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని చెప్పారు. "తెలంగాణ ప్రజలు గర్వపడే యోధుడు పాపన్న గౌడ్" అని ఆమె అన్నారు. జయంతి ఉత్సవాల్లో గౌడ సంఘం పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో పాపన్న గౌడ్ జీవిత విశేషాలు, ఆయన పోరాట గాథలను వివరించారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న



**వరంగల్ వాయిస్, చిట్యాల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గోపాలపురం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బత్తిని నారాయణ గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ సామాన్య గీత కార్మిక కుటుంబంలో పుట్టి చరిత్ర సృష్టించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. నిజాం నిరంకుశత్వాన్ని, భూస్వాముల దోపిడీని ఎదిరించి, అణగారిన ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన ధీరుడని అన్నారు. మొఘలుల పెత్తనంపై పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన తొలి తెలుగు చక్రవర్తి ఆయనేనని గుర్తుచేశారు. సామాజిక న్యాయాన్ని అమలు చేసిన ఆ మహనీయుడికి ఈ సందర్భంగా ఘన నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుటుంబ సభ్యులు పోశాల రాజు, పోశాల పైడయ్య, బత్తిని సదయ్య, పులి కిరణ్, పులి యుగేంధర్, కోరుకోప్పుల అశోక్, కోల వేంకటేష్, మూల పైడయ్య, కోల మొగిళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాపన్న సేవలను స్మరించుకోవాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి, తన పోరాటాలతో మొగల్ చక్రవర్తులకు వెన్నులో వణుకు పుట్టించిన బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మాజీ ఎంపీపీ, స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఇంచార్జ వై. కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి, మొగల్ చక్రవర్తిని ఎదిరించి వీరుడిగా నిలిచిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనుల ఆశాదీపం ఆయన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కోయడ మల్లేష్ మాదిగ, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, బొక్క చంద్రారెడ్డి, కావటి ముత్యాలు, బండి కుమార్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కోళ్ల రాజు గౌడ్, మార్కలా మహేందర్ రెడ్డి, మల్కాపురం శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

**వరంగల్ వాయిస్, తొర్రూరు:** తొర్రూరు పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గౌడ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకల్లో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, తొర్రూరు గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జీఎస్పీఎస్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస గౌడ్, కేఎస్‌పీఎస్ గౌరవ అధ్యక్షుడు చామకూరి ఐలయ్య గౌడ్, అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్, ఎస్ఎస్‌పీజీ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, కంట మహేశ్వర సంఘం గౌరవ అధ్యక్షుడు చీకటి రమేష్ గౌడ్, అధ్యక్షులు నిమ్మల శేఖర్, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొమ్మెర వినోద్ గౌడ్, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, టౌన్ యువజన అధ్యక్షుడు బొమ్మగాని మనోజ్ గౌడ్తో పాటు ఇతర గౌడ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యాధికార దిక్సూచి సర్దార్ పాపన్న



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బహుజనుల రాజ్యాధికారానికి దిక్సూచి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగని యాదగిరి గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బోనగని యాదగిరి, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజు, బీసీ జాక్ చైర్మన్ సంగం రెడ్డి సుందర యాదవ్ మాట్లాడుతూ... సుమారు 300 సంవత్సరాల క్రితమే 12 మంది సైన్యంతో గెరిల్లా యుద్ధం ప్రారంభించిన పాపన్న, క్రమంగా 1200 మంది సైన్యాన్ని తయారు చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మానస, డీఆర్ఓ గణేష్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యామ్ యాదవ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జనగాని శ్రీనివాస్ గౌడ్, మార్క విజయ్ గౌడ్, బూర విద్యాసాగర్ గౌడ్, బీసీ విద్యావంతుల వేదిక నాయకులు వేణు గౌడ్, మౌనిక గౌడ్, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# పీఆర్టీయూ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయూ టీఎస్ ఐనవోలు మండల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం, మండల శాఖ అధ్యక్షులు గుర్రపు రాజుతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నియామక అభ్యర్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీపీఎస్ విధానం ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించడంలో విఫలమైందని, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు.

# గోల్కొండ కోటను పాలించిన చక్రవర్తి సర్దార్



**వరంగల్ వాయిస్, పరకాల:** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య గీత కార్మిక కుటుంబంలో పుట్టి, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి, మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. తన స్నేహితులను, ప్రజలను చైతన్యవంతం చేసి, ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని, మొగల్ రాజులను తుదముట్టించి గోల్కొండ కోటను పాలించిన తొలి గౌడ చక్రవర్తి ఆయనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ సంఘాల జాతీయ నాయకులు సోదా రామకృష్ణ, మున్నూరు కాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జం రమేష్, మాజీ జెడ్పీటీసీ పాడి కల్పన ప్రతాప్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడికొండ శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, బండి రాణి సదానందం, పసుల లావణ్య రమేష్, గౌడ సంఘ నాయకులు బుర్ర రాజమౌళి గౌడ్, చిర్రా సతీష్ గౌడ్, రామూర్తి గౌడ్, మార్కా భిక్షపతి గౌడ్, హరీష్ గౌడ్, బొచ్చు జెమిని పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు

## ■ ఎమ్మెల్యే మురళీ నాయక్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో బాలింతలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు సూచనలు చేస్తూ, సిజేరియన్ డెలివరీల సంఖ్యను తగ్గించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మురళీ నాయక్ ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఉద్యోగాలు పోతాయని వైద్యులను హెచ్చరించారు. "ఇది ప్రజా ప్రభుత్వం. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఆర్థోపెడిషియన్ డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇది పేషెంట్లను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఆర్థోపెడిషియన్‌గా విధులు నిర్వర్తించాల్సిన డాక్టర్ లకావత్ వెంకట్‌కు మెడికల్ కాలేజ్ ఇంచార్జి ప్రిన్సిపాల్ బాధ్యతలు



అప్పగించడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల కోసం పని చేస్తున్నారని, ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచి రేవంత్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నిరూపించిందని తెలిపారు. ఫీవర్ పేషంట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీన్‌హౌస్‌ల ప్రాముఖ్యతపై ఎస్ఆర్ విద్యార్థుల ప్రదర్శన

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు, రావెప్ (రూరల్ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్)లో భాగంగా ధర్మసాగర్ మండలం, నర్సింగరావుపల్లె గ్రామంలో గ్రీన్‌హౌస్ రకాలపై నమూనా ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు స్వయంగా గ్రామంలోని రైతులకు గ్రీన్‌హౌస్‌ల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఈవెన్‌స్పాన్, సా–టూత్, క్వాన్సెట్, రిజ్ అండ్ ఫరో, లీన్–టు వంటి వివిధ రకాల గ్రీన్‌హౌస్‌ల నమూనాలను ప్రదర్శించి, వాటి నిర్మాణ విధానం, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందే అవకాశాలు, మరియు ఏయే పంటలకు అవి అనుకూలమో వివరించారు. పంటలను వాతావరణ ప్రభావాల నుండి ఎలా రక్షించుకోవచ్చో వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ జి. భూపాల్ రాజ్ మార్గదర్శకత్వంలో, రావెప్ కోఆర్డినేటర్ జి. శ్రీకర్ రెడ్డి, గ్రామ కోఆర్డినేటర్ డాక్టర్ రాథోడ్ లాల్, అగ్రి ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ టి. సాయి కృష్ణారెడ్డిల సహకారంతో విజయవంతంగా జరిగింది. విద్యార్థినులు ఎస్. వాజ్మయి, ఎ.సహజ,




అశ్రిత, జి.సంధ్య, జి.శివాని ఈ ప్రదర్శనలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనను చూసిన గ్రామస్థులు, గ్రీన్‌హౌస్‌ల వినియోగం ద్వారా సీజన్‌తో సంబంధం లేకుండా పంటలు పండించడం, నాణ్యతను మెరుగుపరచడం, ఆదాయం పెంచుకోవడం సాధ్యమని తెలుసుకున్నారు. ఈ ఆధునిక వ్యవసాయ పద్ధతులను తమ పొలాల్లో కూడా అనుసరించాలని ఆసక్తి చూపారు.

# కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

## • దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని, హైదరాబాద్‌ను విశ్వ నగరాల సరసన నిలిపిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఆయన మోతీనగర్, రెహ్మత్‌నగర్ డివిజన్ల పార్టీ ముఖ్యులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కూడా పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ అకాల మరణం పార్టీకి తీరని లోటని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. ఆయన మరణంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైందని తెలిపారు. ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటర్ల మన్నన బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు కష్టపడి కారు గుర్తుకు ఓటు వేయించి, కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి



బలపరచాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత, అమలు చేయని హామీలను, వారి అసమర్థ పాలనను ప్రజలకు వివరించాలని వినయ్ భాస్కర్ కార్యకర్తలకు సూచించారు. హైదరాబాద్ అభివృద్ధిలో బీఆర్ఎస్ పాలన, కేసీఆర్, కేటీఆర్ పాత్రను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుదామని అన్నారు. హైదరాబాద్‌లోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలంటే బీఆర్ఎస్ గెలవాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.

# తొర్రూరులో ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు

## ◆ హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**వరంగల్ వాయిస్, తొర్రూరు:** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు తొర్రూరు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యకర్తలు, అభిమానుల శుభాకాంక్షలు, పూలమాలలతో పార్టీ కార్యాలయం కళకళలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి చూపుతున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు. ఇలాంటి నాయకురాలు కాంగ్రెస్ పార్టీలో ఉండటం గర్వకారణమని అన్నారు. తన పట్ల ప్రజలు, కార్యకర్తలు చూపిస్తున్న ప్రేమాభిమానాలు ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయడానికి ప్రేరణనిస్తాయని ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఆశీస్సులు



తనకు బలమని, ప్రజాసేవలో ఇంకా ముందుకు సాగేందుకు దోహదపడతాయని అన్నారు. వేడుకల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు భూసాని రాము, గుండాల నర్సయ్య, మిత్యింటి హరీష్, మహిళా, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలవాలి

## పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పరకాల పట్టణం, మండలం, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో ఆయన తన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి, స్థానిక రాజకీయ పరిస్థితులపై సమీక్షించాలని సూచించారు. గత ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలని కోరారు. గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుందని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో కొత్త, పాత అనే భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వరంగల్ వాయిస్, దామెర:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని దామెర మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహేంద్ర సూచించారు. సోమవారం లాదెళ్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ కేసులు నమోదైన దృష్ట్యా, జ్వర బాధితులపై సర్వే నిర్వహించినట్లు డాక్టర్ మహేంద్ర తెలిపారు. వర్షాకాలం కావడంతో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండటం వల్ల డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఆలస్యం చేయకుండా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్‌వైజర్ శ్రీకాంత్, హెచ్‌ఈఓ అశోక్ బాబు, ఎల్‌టీ కృష్ణ, ఏఎన్ఎంలు భారతి, రమ, ఆశా వర్కర్లు వనిత తదితరులు పాల్గొన్నారు.

# క్రైం డీసీపీగా బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్



**వరంగల్ వాయిస్, క్రైం :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ పనిచేస్తున్న గుణశేఖర్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైం నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీసీపీని అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ధర్నా



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐసీటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ పక్షాన హనుమకొండ లేబర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండీ అక్బర్ ఖాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, అధ్యక్షులు నుంచు జగదీశ్వర్, ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సరళీకరణ విధానాల వల్ల నిర్మాణ రంగం కుదేలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ కంపెనీల ప్రవేశం, ఆధునిక యంత్రాల వాడకం, ముడిసరుకుల ధరల పెరుగుదల వల్ల స్థానిక కార్మికులకు పని లేకుండా పోయిందని తెలిపారు. దీనికితోడు ఇతర రాష్ట్రాల వలస కార్మికులతో కాంట్రాక్టర్లు రాత్రింబవళ్లు పనిచేయించుకుంటున్నారని విమర్శించారు. నిత్యావసరాలు, ఇంధన ధరల నియంత్రణ: పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్ చార్జీల వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇవి కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, పోరాడి సాధించుకున్న 1996 చట్టం, 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం, 1970 కాంట్రాక్ట్ కార్మికుల చట్టాలను రద్దు చేసేందుకు ఈ కోడ్స్ దోహదపడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 8 గంటల పని దినాలను 10 గంటలకు పెంచే జీవో 282ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాలని, నిజమైన కార్మికులకు క్లెయిమ్స్ అమలు చేయాలని కోరారు. అలాగే, లేబర్ కార్డ్ నమోదు, రెన్యూవల్ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా అనంతరం జిల్లా కార్మిక కమిషనర్ వినీతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధూపాకి రాజు, ఎండీ రియాజ్, జలీల్, సద్దాం, అజీర్ నోమార్, ఎస్. దాసు, ప్రత్యూష, గణిపాక ఓదెల్, గోవర్ధన్, రాజు, టి. రత్నం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, గణపురం:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరంగల్ మెడికవర్ ఆసుపత్రి వారు సోమవారం ఉచిత గుండె, కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా గుండె, బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్. రాజేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ చోటే మియా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓ. కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ శిబిరం పేదలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించాలని మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని మరియు లయన్స్ క్లబ్‌ను కోరారు. క్యాంప్ ఆర్గనైజర్ సంతోష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జి. వెంకన్న మాట్లాడుతూ, గుండె సమస్యలు ఉన్నవారికి, అలాగే కంటి పొరలు, శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. శిబిరం నిర్వహణకు సహకరించిన పంచాయతీ కార్యదర్శి విజయేందర్, ఆర్ఎంపీలు కుమార్, లక్ష్మీనారాయణ తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా విశ్వ హోమ్‌వరల్డ్ ఫర్నీచర్ షోరూం ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక అలంకార్ జంక్షన్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన విశ్వ హోమ్‌వరల్డ్ ఫర్నీచర్ షోరూం ఘనంగా ప్రారంభమైంది. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు, వరంగల్ ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు గట్టు మహేష్ బాబు రిబ్బన్ కట్ చేసి ఈ షోరూంను ప్రారంభించారు. ఇది సంస్థకు రెండవ బ్రాంచ్ కావడం విశేషం. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు భూపతి రవీందర్, భూపతి మహేందర్ మాట్లాడుతూ గత ఏడాది తమ మొదటి బ్రాంచ్‌ను విజయవంతంగా ప్రారంభించామని, ఇప్పుడు అలంకార్ జంక్షన్ వద్ద రెండవ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆధునిక డిజైన్లలో అన్ని రకాల ఫర్నీచర్‌ను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచుతున్నామని, వరంగల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గట్టు మహేష్ బాబుతో పాటు, జ్యోతిష్య రత్న డాక్టర్ కాళేశ్వరం సుమన్ శర్మ, ఎంహెచ్.బి కన్స్ట్రక్షన్స్ అధినేత మాధంశెట్టి హరిబాబు, డబ్ల్యూడీఏఎంఎ అధ్యక్షులు పోలా సతీష్ తదితరులు పాల్గొన్నారు. షోరూం నిర్వాహకులు భూపతి రవీందర్, భూపతి మహేందర్, గుముడవెల్లి హరీష్, గుముడవెల్లి రతీష్, బంధుమిత్రులు, వ్యాపార ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమను ఎప్పటిలాగే ఆదరించాలని వరంగల్ ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు.

# మల్లూర్‌లో భారీ వర్షం

## నిండుగా వాగులు, చెరువులు



**వరంగల్ వాయిస్, మల్లూర్:** మండలంలో సోమవారం ఉదయం భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన ఈ వర్షానికి మండలంలోని పలు వాగులు, చెరువులు నిండుగా మారాయి. ఈ స్థాయి వర్షం ఈ వానకాలం సీజన్‌లో ఇదే మొదటిసారి కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక ఆందోళన పడిన రైతులకు ఈ వర్షం ఎంతో ఊరటనిచ్చింది. భారీ వర్షం కారణంగా కుంభంపల్లి సమీపంలోని పంట పొలాల్లో పెద్ద మొత్తంలో వరద నీరు చేరింది.

# ఫ్లోరైడ్ నీటితో ప్రజల ఇబ్బందులు



**వరంగల్ వాయిస్, వరంగల్:** వరంగల్ 40వ డివిజన్‌లోని మంకీ ఫుడ్ కోర్ట్, జగదాంబ కాలనీ, ఉప్పరోనికుంట, ఎన్ఎస్ఎన్ కాలనీ ప్రాంతాల ప్రజలు ఫ్లోరైడ్ నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, మహానగర పాలక సంస్థ డీఈ రవికిరణ్, ఏఈ సుకృతలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కార్పొరేటర్ రవి, డీఈ రవికిరణ్, ఏఈ సుకృత కలిసి పైపులైన్లు లేని ప్రాంతాలలో పర్యటించారు. ఫ్లోరైడ్ నీటి వల్ల చిన్న పిల్లలకు దద్దుర్లు, జుట్టు రాలడం, మరియు స్టీల్ వస్తువులు పాడైపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ప్రజలు అధికారులకు వివరించారు. ఇంతకుముందు తాత్కాలికంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా అయ్యేదని, అయితే కాంట్రాక్టు గడువు ముగియడంతో ట్యాంకర్లు రావడం లేదని ప్రజలు తమ ఇబ్బందులను తెలియజేశారు. దీనిపై డీఈ రవికిరణ్ స్పందిస్తూ పైపులైన్లు వేయడానికి పై అధికారులకు ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారు. అలాగే, తాత్కాలికంగా రెండు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకర్ పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, వీరమల్లు, హరిప్రసాద్, పోతుల రామ్, మల్లయ్య, గణేష్, అశోక్, భూక్యా నాయక్, స్వప్న, లక్ష్మి, రజిత, స్వాతి, వనిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కురుమలు రాజకీయంగా ఎదగాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** కురుమ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచ రాములు పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కురుమ సంఘంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పోటీ చేయాలని ఆయన కోరారు. అనంతరం జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో మాట్లాడి కురుమ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సహకారంతో కులస్తులను అన్ని రంగాల్లో ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు బొల్లం అజయ్, గాదె మహేందర్ రెడ్డి, గోరిగా రవి, లోనే శ్రవణ్ కుమార్, పెర్నె రవి, గుండా వెంకటయ్య, మల యాకయ్య, అనిల్, మహేందర్, కురుమ కులస్తులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈ మహాసభలు ఈ నెల 20 నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరగనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన సీపీఐ, వందేళ్ల కాలంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిందని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు కుట్ర కేసులను ఎదుర్కొని, జైలు శిక్షలు అనుభవించి, ఉరిశిక్షలకు గురై ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. నిజాం నిరంకుశ పాలన, దొరల పెత్తనం, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని, కార్మిక, కర్షక, శ్రమజీవుల సమస్యలపై నిరంతరం పోరాడుతోందని వెంకట్రాములు చెప్పారు. వృత్తి సంఘాలు, యువజన, విద్యార్థి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం ఉద్యమిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మహాసభల్లో గత ఐదేళ్ల కార్యకలాపాలను సమీక్షించుకుని, భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు పాల్గొనే ఈ మహాసభలను ఈ నెల 20న ఉదయం 10 గంటలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రారంభిస్తారని వెంకట్రాములు తెలియజేశారు.

# ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** హనుమకొండ-పరకాల ప్రధాన రహదారిపై శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. భూపాలపల్లి నుంచి హనుమకొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ముందు వెళ్తున్న లారీని ఢీకొనడంతో బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 11 మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

# హీరో సూర్యతో వెంకీ అట్లూరి మూవీ



కొలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం తన 46వ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చుట్టూ ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అయింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ నటించనున్నారన్న వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. ఈ రూమర్స్‌పై తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి స్పందిస్తూ.. అనిల్‌కపూర్‌ను మేము ఎప్పుడూ కలవలేదు. ఆయనతో ఫోన్‌లో కూడా మాట్లాడలేదు. కానీ, ఎక్కడి నుంచి ఈ వార్తలు పుట్టుకొచ్చాయో మాకు తెలియదు. ఇలాంటి రూమర్స్‌ను నమ్మకండి. అధికారికంగా మేము చెప్పిన సమాచారాన్నే నమ్మండని స్పష్టం చేశారు. 'సార్' , 'లక్కీ భాస్కర్' సినిమాల తర్వాత వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో మమితాబైజు హీరోయిన్‌గా, అలాగే రవీనా టాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఈ 'సూర్య 46' చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది. మేకర్స్ ఈ సినిమాను వచ్చే 2026 వేసవిలో విడుదల చేయాలని భావిస్తున్నారు. సితార ఎంట్టంల్గ□న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీ–వల రిలీజ్ చేసిన సూర్య బర్త్ డే పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ఫ్యూర్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంట్టంల్గ□నర్ గా గా వస్తున్న ఈ సినిమాకు ' విశ్వనాధం అండ్ సన్స్' అనే –టైటిల్ ను ఫిక్స్ చేశారట. కథకు తగ్గట్టు– ఈ టైటిల్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే ఆ –టైటిల్ ను ఫిక్స్ చేసారని సమాచారం. త్వరలోనే ఈ సినిమా –టైటిల్ ను అఫీషియల్ గా ప్రకటించబోతున్నారట.



## ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లిగంజ్

ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం

బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు– నాటు–' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు.



## విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి

టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు– కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్–టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు– గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.









## కొదమసింహంలో ఆ ఏమోషన్ లేదు

### ఆనాటి చిరు సినిమాపై రాజమౌళి అభిప్రాయం

ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబుతో మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవంబరులో ఇందుకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సన్నివేశాలను భావోద్వేగంగా మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో సిద్ధహస్తులు దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరించడమే కాదు, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం'చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. అప్పట్లో థియేటర్‌లో 'కొదమసింహం' సినిమా చూస్తున్నా. అందులో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోతారు. అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. ఆ సీన్ చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యా. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదనిపించింది. సాయం చేసిన ఒక వ్యక్తికి థ్యాంక్స్ చెప్పకపోతే ఆ భావోద్వేగం ఎలా సంపూర్ణమవుతుందనిపించింది. అది నా మైండ్‌లో అలాగే ఉండిపోయింది. ఒక ప్రేక్షకుడిగా అప్పుడు నా ఎమోషన్ తృప్తి చెందలేదు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయని రాజమౌళి చెప్పుకొచ్చారు.



# రామప్ప, లక్నవరం అభివృద్ధి

- పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతాం
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**వరంగల్ వాయిస్, ములుగు :** రామప్ప, లక్నవరం అభివృద్ధి చేయడంతోపాటు రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామములో రూ.37 కోట్లతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ ఫౌండేషన్ స్టోన్ ను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, పర్యాటక ప్రాంతం లక్నవరం, మేడారం సమ్మక్క సారలమ్మ, బోగత జలపాతం, బ్లాక్ బెర్రీ, దట్టమైన అటవీ ప్రాంతాలు పర్యాటకులను మరింత ఆకర్షించేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే చాలా పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చేతి వృత్తుల వారు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు వీలుగా జాతీయ రహదారికి సమీపంలో రూ.37 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు అదే విధంగా హ్యాపీ థియేటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రామప్పలో రూ.13 కోట్లతో ఐర్లాండ్ పనులతోపాటు ములుగు జిల్లాను పర్యటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. లక్నవరంలో మరో రెండు ఐలాండ్ పనులను చేపట్టడమే కాకుండా



పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అదనపు నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరం జనవరిలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం శ్వాశత పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించిందన్నారు. వాటికి సంబంధించిన పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. మేడారం జాతరలోని జంపన్న వాగుపై భక్తులకు అనుకూలంగా ఐదు కోట్ల రూపాయలతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి శివాజీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పాపన్న.. జీవితం స్ఫూర్తిదాయకం..

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్డీఓ వెంకటేష్, ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇంచార్జి సర్దార్ సింగ్, బీసీ కులస్థులు, బీసీ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### అంగన్ వాడీ కేంద్రం ప్రారంభం..



ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి డే కేర్ కేంద్రం ప్రారంభోత్సవంతోపాటు రూ.15 లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి తుల రవి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన ఓరుగల్లు ఫొటోగ్రాఫర్లు

- రాష్ట్ర స్థాయిలో ఆరుగురికి అవార్డులు
- అభినందించిన జర్నలిస్టులు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐ, పీఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆరుగురు ఫొటోగ్రాఫర్లు తమ సత్తా చాటి అవార్డులకు ఎంపికయ్యారు. వివిధ పత్రికలు, చానళ్లలో ఫోటో జర్నలిస్టులుగా పనిచేస్తున్న గోకారపు శ్యామ్, పెద్దపల్లి వరప్రసాద్, వీరగోని హరీష్, కుడుతల రమేష్, గోవర్ధనం వేణు, మేరుగు ప్రతాప్ రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను కనబర్చారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 19న హైదరాబాద్ లోని గ్రీన్ ల్యాండ్స్ హోటల్ లో జరిగే కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సీహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఫొటో గ్రాఫర్ గా అవార్డులు అందుకోనున్నారు. ఈ మేరకు ఉత్తమ ఫొటోగ్రాఫర్ గా ఎంపికైన వారందరినీ వరంగల్ వాయిస్ బృందంతోపాటు పలువురు జర్నలిస్టులు అభినందించారు.



# కాళీ ప్రసాద్ రావు పరామర్శ

**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని కోగిలవాయి గ్రామానికి చెందిన బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి తండ్రి మాధవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు పగడాల కాళీ ప్రసాద్ రావు సోమవారం జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మాధవరెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని కాళీ ప్రసాద్ రావు హామీ ఇచ్చారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దామెర మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, కూతురు రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 92 ఫిర్యాదులు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలపై 33, జీడబ్ల్యూఎంసీ 18, గృహ నిర్మాణ శాఖ 9, వైద్య ఆరోగ్య, విద్య శాఖకు 4, ఇతర శాఖలకు 24 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీపీఓ అనురాధ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీడబ్ల్యూఓ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఆదివారం రాత్రి రంగశాయిపేటలో ఘనంగా నిర్వహించారు. మహంకాళి దేవాలయ ప్రాంగణంలో కురుమ కులస్థులు జినుక రమేష్, పెద్దల ఆధ్వర్యంలో డోలు వాయిద్యాలతో శ్రీ కృష్ణుని చిత్రపటంతో ఊరేగింపుగా మహంకాళి దేవాలయ ప్రాంగణంకు తరలివచ్చి ఉత్సవాల జరిగే ప్రదేశంలో పూజలు చేశారు. మైదానంలో సుమారు 30 ఫీట్ల ఎత్తైన స్తంభాన్ని ఏర్పాటు చేసి దానిపై ఉట్టిని అమర్చారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు స్థానికులు వేలాదిగా తరలివచ్చారు. వేడుకల నిర్వహణ కమిటీ బాధ్యులు మండల సీతరాములు, జినుక రమేష్, చిగిరి పూర్ణచందర్, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పోశాల పద్మ స్వామి గౌడ్, కురుమ, యాదవ కుల సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. మిల్స్ కాలనీ సీఐ, ఎస్సైలు బందోబస్తు నిర్వహించారు. ఉట్టి కొట్టే పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఎంతో ఉత్కంటగా సాగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఫైబర్ టీం, ద్వితీయ బహుమతి మురారి, తృతీయ బహుమతి గరుడ టీం సాధించారు. విజేతలకు అతిథుల చేతుల మీదుగా నగదు, మెమొంటోలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శేంకిశి వెంకన్న, శేర్ల అనిల్ కుమార్, వ్యాఖ్యాతగా రాము వ్యవహరించారు.

### యోహానుకు ప్రథమ బహుమతి..

నిన్న రాత్రి జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఓ సిటీలోనే క్లబ్ లో జరిగిన వేడుకల్లో కృష్ణుని వేషాధారణలో ఉన్న ఓ సిటీ కృతి అపార్ట్ మెంట్ లో ఉన్న సముద్రాల గంగాధర్–రవళి కుమారుడు యోహానుకు ప్రథమ బహుమతి అందజేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com